మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :324 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 24-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066





న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ (%జూా%) సమావేశం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడులో మృతులకు సంతాపం తెలిపింది. ఉగ్రదాడికి ప్రతిగా కీలక నిర్ణయాలు తీసుకుంది. 1960లో కుదిరిన ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అటారీ చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు ప్రకటించడంతో పాటు పాకిస్థాన్ పర్యాటకులు, పౌరులు వెంటనే వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. కేబినెట్ భేటీలో తీసుకున్న కీలక నిర్ణయాలను భారత విదేశంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాకు తెలిపారు.-1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తోంది. ఇది తక్షణమే అమల్లోకి వస్తోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ నిలిపివేసేంత వరకూ ఈ నిర్ణయం అమలు చేయనుంది.

-అటారి (%ఞ్ఖతీఱ%) ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ తక్షణమే మూసివేత. ఇప్పటికే ఆ మార్గం ద్వారా వచ్చిన వారు 2025 మే 1లోగా తిరిగి వెళ్లవచ్చు.

-పాకిస్తాన్ పౌరులకు (%ూాూా=జ ఎఱఖ జుఇవఎజ్ఱశీఅ ాఎష్ట్రవఎవ-ాఎజూా%) వీసాలపై భారతదేశ ప్రవేశం నిషిద్ధం. ఇంతకుముందు జారీచేసిన %ూాఎజూా% వీసాలు రద్దు. ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాక్ పౌరులు 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లాలి.

-న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకాదళ, వాయుసేన సలహాదారులను 'పర్సోనా నాన్ గ్రాటా'గా ప్రకటించి, వారిని వారంలోగా దేశం విడిచి వెళ్లమని ఆదేశించింది.

-భారత హైకమిషన్, ఇస్లామాబాద్ నుంచి భారత్ తన సలహాదారులను వెనక్కి పిలుపు తీసుకుంది. ఈ పదవులను రద్దు చేసింది. అలాగే 5 మంది సపోర్ట్ స్టాఫ్ కూడా వెనక్కి పిలిపించనుంది.

-భారత్, పాకిస్తాన్ హైకమిషన్లలోని సిబ్బంది సంఖ్యను 55 నుండి 30కి తగ్గించనుంది. ఈ మార్పులు 2025 మే 1లోగా అమల్లోకి వస్తాయి.

- %జజూా% దేశ భద్రతా పరిస్థితిని సమీక్షించింది. అన్ని భద్రతా బలగాలు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించాలన్న ఆదేశాలు ఇచ్చింది. -ఈ ఉగ్రదాడికి పాల్పడిన వారిని చట్టానికి లోబడి శిక్షించడమే కాక, వారికి మద్దతు ఇచ్చిన వారినీ చర్యలను బహిరంగంగా బహిర్గతం చేసి చర్యలు తీసుకుంటామని సంకల్పించింది.

-తహవ్వూర్ రాణాను భారతదేశానికి అప్పగించిన ఉదాహరణను ప్రస్తావిస్తూ, ఉగ్రవాదం పట్ల కఠినమైన ధోరణిని భారత్ కొనసాగిస్తుందని స్పష్టం చేసింది.

## ఉగ్ర ఘటనపై భారత్ వరుస సమీక్షలు..



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత కేంద్రప్రభుత్వం అప్రమత్తమైంది. దీంతో భారత్-పాకిస్తాన్ మధ్య ఏదో పెద్ద విషయం జరగబోతోందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. గత 4 గంటల్లో జరిగిన నాలుగు ప్రధాన చర్యల ద్వారా ఈ భయాలు మరింత బలపడ్డాయి. భారతదేశం మునుపటిలాగా సరిహద్దు ఉగ్రవాదులను నిర్మూలించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించగలదని చెబుతున్నారు. 2016 %-% 2019లో ఉగ్రవాద దాడుల తర్వాత భారతదేశం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. రెండు సర్జికల్ దాడుల్లో 500 మందికి పైగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హతమయ్యారు. 1. హోం మంత్రి షా ఉన్నత స్థాయి సమావేశం

ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే కేంద్ర హోంమంత్రి అమిత్ షా కశ్మీర్ లోయకు చేరుకున్నారు. అమిత్ షా స్వయంగా మొత్తం విషయాన్ని పరిశీలిస్తున్నారు. కాశ్మీర్‌లో, అమిత్ షా %ూ+% మనోజ్ సిన్హా, సీనియర్ ఆర్మీ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశం తరువాత, ఎవరినీ వదిలిపెట్టబోమని అమిత్ షా హెచ్చరించారు. ఉగ్రవాదానికి మనం తలొగ్గబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘటన స్థలాన్ని అమిత్ షా స్వయంగా పరిశీలించారు. లోయ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తదుపరి వ్యూహాన్ని సిద్ధం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెబుతున్నారు.పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ సమయంలో సౌదీలో ఉన్నారు. అక్కడి పర్యటనను రద్దు చేసుకుని మోదీ వెంటనే భారతదేశానికి తిరిగి వచ్చారు. నివేదిక ప్రకారం, ప్రధాని పాకిస్తాన్ గగనతలం ద్వారా కాకుండా వేరే మార్గం ద్వారా ఢిల్లీకి వచ్చారు. మోదీ చర్య పాకిస్తాన్ కు ప్రత్యక్ష హెచ్చరికగా భావిస్తున్నారు.

ప్రధానమంత్రి ఢిల్లీలో భద్రతపై కేబినెట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. భద్రతపై కేబినెట్ కమిటీ అత్యున్నత స్థాయి కమిటీ. ఇందులో భద్రతకు సంబంధించిన ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు.

### నీటిబొట్టుతో సరికొత్తగా
## హైడ్రా లోగో

హైదరాబాద్, ఏప్రిల్ 23: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కొత్త లోగోను విడుదల చేసింది. ఇప్పటి వరకు ఈవీడీఎం లోగోనే హైడ్రా వినియోగిస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు కొత్తగా జలవనరుల శాఖను పోలి ఉండేలా లోగోను రూపొందించింది హైడ్రా. హెచ్ అక్షరంపై నీటి బొట్టుతో హైడ్రా లోగోను రూపకల్పన చేశారు. ఇకపై కొత్త లోగోతోనూ హైడ్రా కార్యకలాపాలు కొనసాగనున్నాయి. హైడ్రా కార్యాలయం, వాహనాలు, సిబ్బంది యూనిఫాంపై కూడా కొత్త లోగో కనిపించనుంది. అలాగే హైడ్రా అధికారిక ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్‌కు కొత్త లోగోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ అక్రమార్కుల్లో గుండెల్లో గుబులు పుట్టిస్తోంది హైడ్రా. ప్రజలను విపత్తుల నుంచి రక్షించడమే కాకుండా.. వారి ఆస్తులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. హైడ్రా

2లో




## తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో ఇవాళ(బుధవారం) తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులను ఆహ్వానించాలని సూచించారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసీసీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలనిమహేష్ కుమార్ గౌడ్ సూచించారు. టాస్క్ -2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్, టాస్క్-3లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాలు తెలంగాణలో పెద్ద ఎత్తున విజయవంతం అవుతున్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కో ఆర్డినేటర్లు ఇచ్చిన బాధ్యతలను మంచిగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు




తెలంగాణలో జరుగుతున్న జై బాపు, జై భీమ్ కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. పార్టీ పటిష్టతకు సంస్థాగత నిర్మాణం చాలా కీలకమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ ప్రారంభం.

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యుల కోసం బల్దియా ప్రధాన కార్యాలయంలోని భవన నిర్వహణ విభాగం గదిలో, 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో అధికారులు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్అమలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయ ఉద్యోగులకు సెలవు ఇచ్చారు. ఈ రోజుకు బదులుగా జూన్ 14 రెండో శనివారం పని దినంగా పరిగణిస్తామని అధికారులు ప్రకటించారు. పోలింగ్‌లో మొదటి ప్రాధాన్య ఓటు

2లో

## పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి ఇతనే



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని హహల్గాంలో 26 మంది పర్యాటకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రదాడి వెనుక ప్రధాన సూత్రధారి ఎవరనే కీలక సమాచారం వెలుగుచూసింది. లష్కరే తొయిబా టాప్ కమాండర్ సైఫుల్లా ఖలీద్ ఈ ఘటన వెనుక ప్రధాన సూత్రధారిగా ఆర్మీ వర్గాలు గుర్తించాయి. ఈ ఉగ్రదాడికి రెండు నెలల నుంచి సైఫుల్లా ఖలీద్ అలియాస్ సైఫుల్లా కసూరి ప్లాన్ చేస్తున్నాడని, తన ప్లానింగ్ సజావుగా అమలు చేసేందుకు గత రెండు నెలల్లో రెండు సార్లు పాకిస్థాన్ ఆర్మీ క్యాంప్స్‌కు వెళ్లాడని భారత ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. భారత ఆర్మీ వర్గాల

2లో

## ఉగ్ర ఘటనపై భారత్ వరుస సమీక్షలు..

3. త్రివిధ దళాలతో రక్షణ మంత్రి భేటీ

పహల్గామ్ సంఘటన తర్వాత, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ సైన్యాధిపతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ముగ్గురు సైన్యాధిపతులు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దీని అర్థం ప్రభుత్వం తదుపరి చర్య కోసం ఏ నిర్ణయం తీసుకున్నా, దానిని సులభంగా అనుసరించవచ్చు.

చివరిసారిగా పాకిస్తాన్‌లో వైమానిక దళం సర్జికల్ స్ట్రైక్ నిర్వహించింది. వైమానిక దళ కమాండర్ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి ప్రవేశించి రెండు వేర్వేరు సర్జికల్ స్ట్రైక్స్‌లో 500 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చారు.

4. పాకిస్తాన్‌లో భయానక వాతావరణం

పాకిస్తాన్‌లో భయానక వాతావరణం నెలకొంది. భారతదేశం దాడి చేస్తే, ఇక్కడి అన్ని పార్టీలు కలిసి దానిని వ్యతిరేకిస్తాయని పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి చౌదరి ఫవాద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫవాద్ కంటే ముందు, పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఈ దాడిలో పాకిస్తాన్ పాత్ర లేదని అన్నారు.

ఉపగ్రహ నివేదిక ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళ విమానాలు రాత్రంతా పాకిస్తాన్ సరిహద్దు చుట్టూ చురుగ్గా ఉన్నాయి. నిఘా సమాచారాన్ని సేకరించడానికి పాకిస్తాన్ రెండు యుద్ధ విమానాలను మోహరించింది.

## నీటిబొట్టుతో సరికొత్తగా హైడ్రా లోగో

వచ్చి కొత్తలోనే తన మార్క్‌ను చూపించింది. నగరంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి కట్టిన నిర్మాణాలపై హైడ్రా పంజా విసిరింది. ఇప్పటి వరకు అనేక అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. చెరువులు, కుంటలపై నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేసింది హైడ్రా. అలాగే అక్రమ నిర్మాణాలపై ప్రజల నుంచి వస్తున్న వినతులపై వెంటనే స్పందిస్తూ.. ముందుగా వారికి నోటీసులు ఇచ్చి.. ఆపై వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోత%శీ% వెంటనే యాక్షన్‌లోకి దిగుతోంది హైడ్రా.మరోవైపు నగరంలోని అంబర్‌పేట్ బతుకమ్మకుంట అభివృద్ధి పనులను హైడ్రా మొదలుపెట్టింది. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. వచ్చే బతుకమ్మ ఉత్సవాల నాటికి బతుకమ్మ కుంటను సిద్ధం చేస్తామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటలోనే ఈసారి బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయన్నారు. బతుకమ్మ కుంట కోర్టు వివాదం పరిష్కారమైందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. స్థానికులతో కలిసి పూజలు చేసి బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను కమిషనర్ ప్రారంభించారు. యుద్ధ ప్రాతిపదికన చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు జరగాలని అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ ప్రారంభం.

వేస్తేనే ఆ ఓటు చెల్లుబాటవుతుంది. పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక ఓటు ఎక్కువ పొందినవారు విజేతగా నిలుస్తారని చెప్పారు. 25వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు పోటీలో ఉన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి ఇతనే

సమాచారం ప్రకారం, లష్కరే తొయిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌కు సైఫుల్లా ముఖ్య సహచరుడుగా వ్యవహరిస్తున్నుడు. లష్కరేకి ప్రాక్సీగా చెప్పుకునే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), పీపుల్స్ యాంటీ–ఫాసిస్ట్ ఫ్రంట్ (పీఏఎఫ్ఎఫ్)లను స్థాపించినది కూడా ఇతనే. భారత్‌కు వ్యతిరేకంగా చేపట్టిన పలు ఉగ్రవాద కార్యకలాపాలతో సైఫుల్లా ప్రమేయం ఉంది. ఇతనికి హాఫీజ్ సయీజ్‌తా పాటు పాకిస్థాన్ మిలటరీ సపోర్ట్ బలంగా ఉంది.

## నాగారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.నరసింహ

నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 23 ) పోలీస్ స్టేషన్ల సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ కె. నరసింహ బుధవారం నాగారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి సలహాలు సూచనలు చేశారు. మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరిస్తూ సిబ్బంది ఇంటలిజెన్స్ తో పనిచేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. ఐలాండ్ ఫిర్యాదులు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని దర్యాప్తు చేసి బాధితులకు పోలీస్ శాఖ పై నమ్మకం కలిగించాలని ఆదేశించారు. ఇసుక రవాణాకు సంబంధించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఇసుక అక్రమ రవాణా చేసే వాహనదారులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వారి వెంట సూర్యాపేట డివిజన్ డీఎస్పీ పార్థసారథి, సీఐ రఘువీర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



## నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ కె. అనిల్ కుమార్**



నాగారం నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 23) నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ కె. అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ కె. అనిల్ కుమార్ మాట్లాడుతూ రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాధాన్యతను వివరించడం జరిగింది. గాలికుంటు వ్యాధి పికరోనా వీరిడే ఫ్యామిలీకి చెందిన ఓ,ఏ,సి,ఎస్ఏటి 1, ఎస్ఏటి2, ఏఎస్ఐఏ వైరస్ స్ట్రైన్స్ ద్వారా వ్యాప్తి చెందుతుందని,ముఖ్యంగా గాలికుంటు వ్యాధి అనేది గిట్టలు ఉన్న జంతువులలో వస్తుందని తెలియచేశారు. ఈ వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, త్రాగునీరు, గాలి ద్వారా ఇతర పశువులకు సంక్రమిస్తుందని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, నోటిలో పుండ్లు గిట్టల మధ్యన పుండ్లు కావడం, పశువులు కుంటడం ,పశువు మేత మేయకపోవడం ,పశువు నోటి నుండి చొంగ కారడం పశువు బరువు తగ్గడం ,పాడి పశువులలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గడం, చూడి పశువులు ఈడుసుకుపోవడం, పశువులు ఎదకు రాకపోవడం, సంవత్సరంలోపు వయసు ఉన్న పశువులలో మరణాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకిన పశువులు చికిత్స చేసిన తర్వాత 10 నుండి 15 రోజులకు వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుంది. పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే ఇండియన్ ఇమ్యూనోలాజికల్ వారి రక్ష ట్రైవాలేంట్ ఎఫ్ఎండి వ్యాక్సిన్ ను ప్రతి ఆరు నెలలకు ఒకసారి 4నెలల పైబడిన ప్రతి పశువుకు, అలాగే నాలుగు నెలల వయసు దాటిన తెల్ల మరియు నల్ల పశువులకు ఈ వ్యాధి రాకుండ నివారణ టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 42 గేదెలకు,57 తెల్ల పశువులకు వ్యాక్సినేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగారం మండల పశువైద్య అధికారి డాక్టర్ బత్తుల రవి ,ఫణిగిరి వెటర్నరీ డాక్టర్ పి మౌనిక ,పసునూరు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వై నాగరాజు ,ఎల్ఎస్ఏ మురళి, గోపాలమిత్ర లింగమల్లు,రైతులు కాత కొమరయ్య, కాసం కిష్టయ్య ,ఏనుగుల సోమయ్య ,ఏనుగుల మల్లేష్, బయ్యం అరవపల్లి తదితరులు పాల్గొన్నారు.

## బిజమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ






కాజీపేట ఏప్రిల్ 23 నమస్తే హైదరాబాద్ జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో మంగళవారం రోజున పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ కాజీపేట మండలం మడికొండ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. చత్రపతి శివాజీ సేన, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మడికొండ అంబేద్కర్ విగ్రహం నుండి మెయిన్ రోడ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వరంగల్ విభాగ్ సహ కార్యదర్శి శ్రీ రామ్ ఉదయ్ కుమార్, బజరంగ్దళ్ విభాగ్ సంయోజక్ ఆల్లకట్ల సాయి, సహ సంయోజక్ బండి రోహిత్, చత్రపతి శివాజీ సేన సభ్యులు, గ్రామస్థులు పాల్గొని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశంలో అలజడి సృష్టించే ఉద్దేశంతో అమాయక పర్యాటకులపై అతి కిరాతకంగా దాడులు చేసి వారిని హతమార్చడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. పర్యాటకులలో మగవారి బట్టలు విప్పించి వారిని మతం ఆధారంగా గుర్తించి కాల్పులు జరపడాన్ని బట్టి టెర్రరిజం అనేది మతకోణంలో పనిచేస్తుందని బహిర్గతమవుతుందన్నారు. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది అమాయక పర్యాటకుల మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. భారత సైన్యం చేతిలో ఉగ్రవాదుల పతనం తప్పదంటూ నినదించారు.

## కీబోర్డ్ ప్లేయింగ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులు

**అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కెపిహెచ్బి కాలనీలో నివాసం ఉంటున్న మేడిది లలిత కుమారి తన ఇద్దరు చిన్నారులు 8 సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ 5 సంవత్సరాల మేడిది అభిజ్ఞలతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1, 2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హోలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇంస్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా..లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీఛర్డ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు .ఏప్రిల్ 14 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ మరియు హోలేల్ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టెన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు.





3 నమస్తే హైదరాబాద్ గురువారం ఏప్రిల్ 24-2025

# రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే -కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి మరియు కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చేలా అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు వివరించి.బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఎంతోమంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందామో రైతులకు జరిగిన మేలు గురించి అన్ని వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేటట్లు వారికి గత ప్రభుత్వ పరిపాలన విధానాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలపాలని సూచించారు. అలాగే సభకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, భోజన సదుపాయం నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి చూసుకోవాలని ఎండలు తీవ్రత అధికంగా ఉండటం వల్ల మంచినీటి సదుపాయంకు అంతరాయం కలగకుండా ఎటువంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తనకి ఫోన్ చేయాలని తెలిపారు ఈ రజతోత్సవ వేడుకలను ఒక పండగ వాతావరణం గా చేసుకోవాలని.ఎంతో కష్టపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని.. గత పదిఏ ళ్లుగా ఎంతో అభివృద్ధి చేసుకున్న రాష్ట్రం నేడు వ్యాపారాలు లేక చెరువులు, ప్రాజెక్టులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయి అటు రైతులకు ఇటు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ

ఘట్కేసర్ ఏప్రిల్ 23 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో నిరాయుధ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ నల్ల రిబ్బన్ ధరించి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి ఈ దుర్ఘటన లో మరణించిన వారికి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పహల్గామ్‌లో జరిగిన ఈ ఉగ్రదాడి, కేవలం అఘాయిత్యమైన హత్య మాత్రమే కాదని ఇది మన దేశ ఆత్మపై జరిగిన దాడి అని, మతాన్ని ఆధారంగా చేసుకొని అమాయకులపై ఉగ్రవాదులు చేసిన దాడి, మానవ సమాజాన్ని తలదించేలా చేసిందన్నారు. ఈ చర్యలు కాశ్మీర్ లోని అభివృద్ధిని అడ్డుకోవాలనే కుట్రలో భాగం.

భారతీయ జనతా పార్టీ తరఫున మేము ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దుతో పాటు కాశ్మీర్‌ను అభివృద్ధి మార్గంలోకి తీసుకువచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయి.




జరుగుతున్న అభివృద్ధిని చూసి భయపడుతున్న దేశ శత్రువులు ఉగ్రదాడులకు పాల్పడుతున్నారు. ఇలాంటి దాడులు దేశ ప్రజల మనోధైర్యాన్ని కుదింప చేయలేవని భారతీయులందరూ శాంతి, ఐక్యత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తారని, మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ఉగ్రవాదం నుండి రక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని భద్రతా దళాలు, సైనిక బలగాలు కాశ్మీర్‌లో గట్టి నిఘా పెట్టి,ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించేందుకు కృషి చేస్తున్నాయి. దేశ ప్రజలు వీర సైనికులకు అండగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన గ్రామ ఇన్చార్జి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా వాడవాడల బిఆర్ఎస్ 25 ఏండ్ల పండుగ వాతావరణం ఏప్రిల్ 27న చలో వరంగల్ సభకు లక్షలాదిగా తరలి వెళ్దాం, రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. వేలాదిగా తరలి రండి బిఆర్ఎస్ పార్టీ రజ తోత్సవ వరంగల్ సభకు వేలాది మంది నాయకులు కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చిన మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, ఈ కార్యక్రమంలో, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగేలా హనుమంతు, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, రఫీల్ రెడ్డి, కాశ బోయిన మల్లేష్ సులుగురి మహేష్, కత్తుల సుధాకర్ , దొడ్డి వెంకటయ్య, అంజయ్య, యాదగిరి, సోమయ్య, శీను,బీరయ్య, కార్యక్రమంలో, తదితరులు, పాల్గొన్నారు.

# విలేఖరిని బెదిరించిన కాంగ్రెస్ పార్టీ నేతపై ఫిర్యాదు

## మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేసిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు

నమస్తే హైదరాబాద్ (బోడుప్పల్): విధి నిర్వహణలో ఉన్న విలేఖరిని ఫోన్ లో బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నేత దానగాళ్ల యాదగిరి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మేడిపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ క్లబ్ అధ్వర్యంలో బాధిత జర్నలిస్టుతో కలిసి మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న అంశంపై తాను ఫోటోలు తీస్తుండగ బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నేత దాన గళ్ళ యాదగిరి ఫోన్ లో ఇష్టానుసారంగా దుర్భాషలాడాడని వాపోయాడు. అతను ఫోన్ లో మాట్లాడిన బూతుల ఆడియో రికార్డు లను



పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు కల్కూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డిలు మాట్లాడుతూ జర్నలిస్టులను బూతులు తిట్టిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):
తిరుమలగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ అధ్వర్యంలో బుధవారంనాడు తిరుమలగిరి మండలం ఈదులర్రే తండా లో నిర్వహించిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. రైతులు వేసవికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి తోకకుండా టీకాలు వేయించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో క్వాలిటీ మానిటరింగ్ ఆఫీసర్ అనిల్ హరి ప్రసాద్ తిరుమల గిరి మండల పశు వైద్యాధికారి టి నవీన్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం ..కొత్త జలంధర్ రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం ధరావత్ తండ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించిన కొత్త జలంధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల పండగ వాతావరణం ఏప్రిల్ 27న చలో వరంగల్ లక్షలాదిగా తరలి వెళ్దాం బిఆర్ఎస్ రాజ తోత్యవ సభను విజయవంతం చేయాలని ధరావత్ తండా నుండి భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చిన కొత్త జలంధర్ రెడ్డి , ఈ కార్యక్రమంలో. గ్రామ పార్టీ అధ్యక్షులు దేవా నాయక్, మాజీ సర్పంచ్ బానోతు గేమ్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా స్కూల్ డే వేడుకలు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని మొండి చింత తండా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం స్కూల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించిన అంగన్వాడి టీచర్ సాలమ్మ. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలను అంగన్వాడిలో చేర్పిస్తే చదువుతోపాటు అన్నిరంగంలో ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయమ్మ జ్యోతి. హెచ్ఎం వీరారెడ్డి,రాజేందర్, తదితరులు, పాల్గొన్నారు.

## బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మేకల సునీల్ కుమార్



ఘట్కేసర్ ఏప్రిల్ 23 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నియామకం చేస్తూ నియామక పత్రాన్ని ఇచ్చిన ఎస్సీ సెల్ బి బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్ కుమార్. సునీల్ కుమార్ మాట్లాడుతూ నన్ను ప్రధాన కార్యదర్శిగా చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్, మేకల దాస్, ఉల్లి ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోతుకుపల్లి శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, ఉదరీ శివ, జన్ని పాశ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత సలహాదారుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్ కుటుంబ సభ్యులు



నమస్తే హైదరాబాద్ (గుండాల ):ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వ్యక్తిగత సలహాదారుడు పంజాల వెంకటేష్ గౌడ్ తల్లి అమృతమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం వెల్మజాల గ్రామంలోని తమ నివాసానికి బూడిద బిక్షమయ్య గౌడ్ గారి సతీమణి బూడిద సువర్ణ, మరియు కుటుంబ సభ్యులు బూడిద ప్రవీణ్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, శ్రీమాన్ ,బి రాజు, తదితరులు విచ్చేసి అమృతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అద్భుతం చేసిన హైదరాబాద్ డాక్టర్లు..

ఆస్పత్రికి వచ్చిన వృద్ధుడికి 2023లో వేరేచోట కిడ్నీల్లో రాళ్లు తీయడానికి మామూలు ఆపరేషన్ చేశారు. ఆ తర్వాత అతడి మూత్రనాళాలు పూర్తిగా పూడుకుపోయాయి. దాంతో క్రియాటినైన్ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయి.. విపరీతమైన నొప్పి, తరచు జ్వరంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది. కిడ్నీలు రెండూ పాడైపోవడంతో తాత్కాలికంగా అతడికి ట్యూబులు (నెఫ్రోస్టమీలు) అమర్చి బయటి నుంచి యూరిన్ పంపేవారు. పలు రాష్ట్రాలు తిరిగినా ఏ హాస్పిటల్ చేర్చుకోకపోవడంతో చివరకు హైదరాబాద్ వచ్చారు. పూర్తి స్థాయి పరీక్షలు చేసిన తర్వాత.. అతడి మూత్రనాళాలు చాలావరకు పూడుకుపోయినట్లు నిర్ధారించారు. ఇది చాలా అరుదైన.. సమస్యాత్మ పరిస్థితి అని ఓ అవగాహనకు వచ్చారు. కుడివైపు కిడ్నీ కోసం డాక్టర్లు ముందుగా అతడి సొంత అపెండిక్స్ తీసుకుని, పూడుకుపోయిన మూత్రనాళానికి బదులు దాన్ని అమర్చారు. అపెండిక్స్ కూడా మూత్రనాళం పరిమాణంలోనే ఉంటుంది. రోబోటిక్ ఆపరేషన్‌తో దీన్ని మార్చారు. ఇది చాలా అరుదుగా చేసే చికిత్స. దీన్ని అపెండిక్స్ ఇంటర్‌పొజిషన్ అంటారు.

"మూత్రనాళం బాగా పూడిపోఉయినప్పుడు దాన్ని బాగుచేయడానికి ఇది అత్యంత సృజనాత్మకమైన, మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతి. సాధారణంగా ఇలా చేయరు. కానీ ఈ రోగి కేసులో ఇదే సరైన పరిష్కారం" అని ఏఐఎన్‌యూలోని సీనియర్ కన్సల్టెంట్ రోబోటిక్ సర్జన్,యూరాలజిస్ట్ డాక్టర్ సయ్యద్ మహ్మద్ గౌస్ తెలిపారు. ఈ చికిత్స అనంతరం అతడి కుడి కిడ్నీ బాగుపడింది. దాంతో బయట అమర్చిన ట్యూబులను తీసేశారు.

సొంత కిడ్నీ మార్పిడి ఇలా..రెండు నెలల తర్వాత అతడి ఎడమవైపు కిడ్నీ ఇంకా అలాగే ఉంది. అపెండిక్స్ కుడివైపే ఉంటుంది కాబట్టి రెండోవైపు పేగులను తీసి అమర్చవచ్చు. కానీ, అందులో ఈ వృద్ధుడికి సమస్యలు ఉండడంతో అత్యంత అరుదైన పరిష్కారాన్ని డాక్టర్లు ఎంచుకున్నారు. అదే.. సొంత కిడ్నీనే మార్చడం.

## ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం...

- రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి.
- భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలి.
- రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాస్ లు నిర్వహించాలి.
- రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి.





నమస్తే హైదరాబాద్ :
భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తెలిపారు. వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఏ.బి.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి గార్లతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ....

రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు



అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు... గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు
తీసుకోవాలని కోరారు...

అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు 19లక్షల 2వేల 204 రూపాయల విలువ చెక్కులను కలెక్టర్ గారితో కలిసి పంపిణీ చేశారు...

అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ గారితో కలిసి పంపిణీ చేశారు....

ఈ కార్యక్రమంలో వరంగల్ %=ఋా%, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుపత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే నాగరాజు.

- పేదవాడి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీచేస్తుందన్నారు.
- ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే నాగరాజు.

నమస్తే హైదరాబాద్ : -బుదవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ చేలుమాల పుష్ప - నర్సయ్య గార్ల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మరియు అధికారులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భోజనం సహంక్తి చేశారు.అనంతరం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టిన ఆడబిడ్డ చేలుమాల పుష్ప - నర్సయ్య దంపతులకు బట్టలు పెట్టి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా





ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్షంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయకేతనం మ్రోగించిన పందిళ్ళపల్లి హై స్కూల్ విద్యార్థులు



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి లో విజయ దుందుభి మ్రోగించారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల కావడం జరిగింది. ఈ ఫలితాలలో జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి లో చదువుతున్న సజ్జా దివ్యశ్రీ ఒక నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాల లో చదువుచూ రికార్డు స్థాయిలో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి పందిళ్ళపల్లి హైస్కూల్ కు, గ్రామానికి, చీరాల నియోజక వర్గమునకు, బాపట్ల జిల్లాకి పేరు తీసుకుని రావడం జరిగింది. మార్కులు వరుసగా 99, 99, 98, 100, 100, 100. తరువాత ఉప్పాల నవ్య సుధ 591, పృథివి ధనుష్589, కె శ్యామ సాయి శ్రీ ం 589, కోడూరి స్వేచ్ఛ మణి 589, పొగడ దండ శ్రావణి ం 588, గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 587 మార్కులు సాధించడం జరిగింది. 550 అంతకంటే పైగా మార్కులు సాధించిన వారు 20 మంది కలరు. 500 అంతకంటే పైగా మార్కులు సాధించిన వారు 27 మంది గలరు. మొత్తం 79 మంది స్టూడెంట్స్ పరీక్షలకు హాజరు కాగా 68 మంది పాస్ కావడం జరిగింది. స్కూల్ పాస్ పర్సంటేజీ 86. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఊటుకూరు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి రొండా దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు మరియు గ్రామస్తులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తెచ్చినందుకు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# ఇంటూరి రాజేష్ పేరుతో ఉన్న బల్లలు ధ్వంసం



**నమస్తే హైదరాబాద్ :** , వలేటివారి పాలెం మండలములోని అయ్యవారిపల్లిలో నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరిరాజేష్ పేరుతో ఉన్న బల్లలను మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో అయ్యవారి పల్లి గ్రామంలో చర్చనీయాంశమైంది. కేవలం కావాలనే ఈ పని చేశారని చర్చించుకుంటున్నారు.

# సమయపాలన పాటించని గ్రామ సచివాలయం...

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోనివన్నాయ పాలె గ్రామ సచివాలయం తలుపులు తెరవని సంఘటన బెల్లంకొండ మండలంలో బుధవారం జరిగింది వివరాల్లోకెళ్తే మండలంలో వన్నాయపాలెం గ్రామం సచివాలయ సిబ్బంది రోజు ఉదయం 11 గంటల తర్వాత మాత్రమే వస్తున్నారని ఎప్పుడు ఎవరు ఏ టైంలో వస్తారో తెలియని ఒకరు ఇద్దరు ఉద్యోగులు ఉండి ఆన్లైన్ సర్వీస్కు ఏవి పనిచేయదని స్థానిక ప్రజలు ఆరోపణలు ఉన్నాయి అయితే ఈ గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం ఇక్కడ పనిచేయాల్సి ఉంది ఈ సచివాలయంలో మాత్రం ఏ సర్వీసులు పనిచేయవు గ్రామస్తులకు సంబంధించిన వికలాంగులు సర్టిఫికెట్లకు సంబంధించిన స్లాట్ మరియు కార్పొరేషన్ లోన్లు మరియు క్యాస్టు ఇన్కమ్ సర్వీసులు ఇక్కడ ఇతర రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ సంబంధిత సర్వీసులు ఇక్కడ కొనసాగారికి ఉంది ప్రభుత్వ అభివృద్ధికి తోడ్పడే సర్వీసులు ఏమీ పని చేయవని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు క్రోసూరు బెల్లంకొండ తదితర మండలాల్లో వెళ్లి ఆన్లైన్ ప్రాసెస్ జరుపు కోవలసినపరిస్థితి ఏర్పడిందని. స్థానికులు ఆరోపణలు ఉన్నాయి అయితే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కొరకు లక్షలు ఖర్చు పెట్టి పెద్ద భవనాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు ఎలా పోతే మాకేంటి మా జీవితం మాకు వస్తుంది. మాకు సహకరించే వారు ఉన్నారు అన్న చందాగా ఈ సచివాలయ సిబ్బంది పనితీరు ఇది. నాయకుడు తమ పని తమకైతే చాలు అన్న చందాగా వ్యవహరించడం గమనార్హం ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి గ్రామ సచివాలయంలో ప్రభుత్వ పథకాలుకు సంబంధించిన అన్ని సేవలు అందించాలని ఒక్కొక్క గ్రామ సచివాలయానికి సుమారుగా పదిమంది సిబ్బంది ఏర్పాటుచేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుంటే ఇక్కడ మాత్రం పెద్ద పెద్ద భవనాలు ఉన్నాయి అందులో సిబ్బంది ఉండరు అన్న తీరుగా ఈ సచివాలయం పని తీరు ఉంది మండల జిల్లా స్థాయి అధికారులు






ఎవరూ ఇటువైపు తిరిగి చూడరని ధైర్యము లేక నాయకులు మాకు చుట్టాలు మీ ఎప్పుడు వచ్చినా ఎవరు మమ్మల్ని ఏం చేయలేరు అనే తీరులో వ్యవహరించటం ఇప్పటికైనా పలనాడు జిల్లా. అధికారులు సమయపాలన పాటించని ఉద్యోగులపై ఎటువంటి చర్యలు చేపడతారు వేచి చూడాలి

# వీరయ్య మృతదేహాన్ని చూసి బోరున విలపించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలులో హత్యకు గురైన నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి మృతదేహాన్ని చూసి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ బోరున వినిపించారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని బాదాప్త హృదయాలయ్యారు. ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ లో వీరయ్య మృతదేహానికి డాక్టర్ ఆయన నివాళులర్పించారు. వీరయ్య మృతి తెలుగుదేశం పార్టీ కి తీరని లోటని అన్నారు.తన ఆప్త మిత్రుణ్ణి కోల్పోవడం ఎంతో బాధ కల్గించింది అన్నాడు. వీరయ్యను హత్య చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిమస్తుందని అన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం అమరావతి మండలం ఎనికపాడులో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ,జీవ ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మరియు భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, భాష్యం హనుమంతురావు, భాష్యం జగదీష్ లతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఎమ్మెల్యే నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఘనంగా జరిగిన విగ్రహ ప్రతిష్ట, జీవ ధ్వజ ప్రతిష్ట, మరియు అన్నదాన మహోత్సవం. శ్రీ సీతారామస్వామి విగ్ర ప్రతిష్ట అనంతరం జరిగిన క్రతువు కార్యక్రమాలను శాస్త్రక్తంగా నిర్వహించి పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే. ఈ సందర్భంగా రాష్ట్ర సుభిక్షంగా ఉండటంతో పాటు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే దంపతులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు కార్యక్రమంలో అన్ని మండలాల పార్టీ నాయకులు శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగిన క్రతువు కార్యక్రమాలను శాస్త్రక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా సతీమణి లావణ్యతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతోపాటు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే దంపతులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఒంగోలు మాజీ ఎమ్మెల్యే,ఈదర హరిబాబు కు తీవ్ర గుండెపోటు

**నమస్తే హైదరాబాద్ :** ఒంగోలుమాజీ ఎమ్మెల్యే , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు హాస్పిటల్ లో గుండెపోటుతో చేరారు.పరిస్థితి విషమంగా ఉంది.తన మేనల్లుడు ముప్పవరపు వీరయ్య చౌదరి మరణ వార్తను జీర్ణించుకోలేక గుండెపోటు వచ్చి ఆసుపత్రిలో చేరారు. పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా వ్యాప్తంగా ఈదర హరిబాబు కోలుకోవాలని కోరుకుంటున్నారు.



# దర్జాగా స్కూటీ కి ఛార్జింగ్




**నమస్తే హైదరాబాద్ :** రౌతు మెత్తక అయితే గుర్రం మూడు కాళ్లు మీదుగా నడిచినట్లు ఉంది.వలేటివారిపాలెం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయములో ఓ సిబ్బంది మోటార్ సైకిల్ కు చార్జింగ్ చేసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో విద్యుత్ ను దర్జాగావినిగించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఆర్థిక లోటు ఉంది. వివిధ ప్రభుత్వ కార్యాలయంలుసంవత్సరాలు తరబడి చెల్లించడం లేదు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయకేతనం





నమస్తే హైదరాబాద్ : పట్టణంలోని ఉన్న బాలికల ఉన్నత పాఠశాలప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో చదువుచున్న విద్యార్థిని షేక్ సాజియా600 మార్కులకు గాను 571 మార్కులతో సాధించింది. 570 మార్కులు జి లక్ష్మి ప్రసన్న, షేక్ సుభాని సాధించగా,500 మార్కులకు పైగా విద్యార్థినిలు 26 మంది సాధించారు. 70 శాతం రాగా 30 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఇద్దరూ ఉన్నారని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. ద్వారకా రాణి తెలిపారు. విద్యార్ధినిలను ఆమెతో పాటు పలువురు అభినందించారు.

## బోదాటి కిరణ్ కి. చివరిసారిగా కన్నీటి వీడ్కోలు, బంధువులు స్నేహితులు.




నమస్తే హైదరాబాద్ : గుంటూరు జిల్లా 22/04/2025, నా చేబ్రోలు వద్ద బాపట్ల బేతనికాలనీకి చెందిన బోదాటి కిరణ్ కుమార్ మృతి. ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉంటాడు. మంగళవారం ఉదయం గుంటూరు వెళ్లి వస్తుండగా మధ్యాహ్నం, 3. గంటల సమయంలో ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టడం తో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతదేహాన్ని గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు . విషయం తెలిసిన బేతనికాలనీ వాసులు శోకసముద్రంలో మునిగిపోయారు. భారీ సంఖ్యలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అనంతరం బేతని కాలనీ యూత్ మొత్తం బయలుదేరి సంఘటనా స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్ చాలా మంచి వ్యక్తి అని, కష్టపడి జీవించే వ్యక్తి అని కుటుంబానికి బేతనీ కాలనీ అందరూ అండగా ఉంటామని తెలిపారు.

## నెలవారీ నేర సమీక్ష సమావేశం ! జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్





నమస్తే హైదరాబాద్ ; ,ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో జిల్లా యస్.పి. కృష్ణకాంత్ అధర్వ్యంలో నేర సమీక్షా సమావేశంను ఐ జి పి ఏపీ ఎస్పీ బెటాలియన్స్ బి.రాజకుమారి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా పర్యవేక్షించారు.జిల్లాలో చోటు చేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో రికవరీల గురించి స్టేషన్స్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేరాలు చేదించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోనేందుకు పలు సూచనలను తెలియజేశారు. సాంకేతికను బాగా ఉపయోగించుకొని నెల్లూరు జిల్లా మంచి పురోగతి సాధించిందని జిల్లా యస్.పి. ని అభినందించారు.పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్నారు, అలా అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసులు వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని, అది అందరికి ఉపయోగపడేలా దోహదం చేస్తుందని తెలిపారు.పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమంలో భాగంగా హెల్త్ ఇన్సురెన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు.విలేజ్ విజిట్ అందరూ చేయాలని ఆదేశాలు తద్వారా రాబోయే సమస్యలను అరికట్టవచ్చునీ చెప్పారు. వేసవి కాలం లో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాల నివారణపై అవగాహన కల్పించాలనీ చెప్పారు.విజబుల్ పోలీసింగ్, డ్రోన్ సర్వైలెన్స్ విరివిగా చేయాలని ఆదేశాలను ఇచ్చారు.పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై ఆరా తీసారు.కేసు దర్యాప్తులలో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలనీ సూచించారు. చిన్న పిల్లలు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు పట్ల అలసత్వం ప్రదర్శించరాదనీ తెలియజేశారు.ఫోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘాను ఉంచాలని తెలిపారు.తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న లు (నాన్ బెయిలబుల్ వారెంట్లు) వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేధించాలని ఆదేశాలు,కొత్త న్యాయ చట్టాల మీద ప్రతీ ఒక్కరు పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలనీ పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ పిటిషన్లను తక్షణమే పరిష్కరించండి. డయల్ 112 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలనీ చెప్పారు.రాత్రి పూట అన్ని స్టేషన్ల లలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలిచ్చారు.అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్స్ రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఆర్పిసి కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్.బిడబ్ల్యూఎస్, ఎన్ డి పి ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.తదుపరి ఈగల్ టీము ప్లకార్డులను ఆవిష్కరించి, రేపటి తరం భవిష్యత్తు మాకు ముఖ్యం ం డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యమని, మనమందరం కలిసి పోరాడుదాం ం మత్తు పదార్థాల వ్యసనం నుండి మన పిల్లల్ని కాపాడుకుందామని తెలిపారు. ఈ సమావేశం లో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , ఎస్ బి, టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ట్రైనింగ్, ఏఆర్ డిఎస్పి లు, తదితర జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించాలి!



నమస్తే హైదరాబాద్ : ,ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యం లో పామూరు బస్టాండ్ సర్కిల్ లో వాహనములపై స్పెషల్ డ్రైవ్ బుధవారం జరిగి%శీ%ది. ఇందులో భాగంగా మోటారు వాహనముల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా వాహనముల యొక్క ధ్రువపత్రాలను పరిశీలించారు .

స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సీటు బెల్ట్ లేకుండా ప్రయాణం చేయుచున్న రెండు మోటారు కార్ వాహనములను, పరిమితిని మించి ప్రయాణం చేయుచున్న రెండుఆటో రిక్షాలకు , ఒక గూడ్స్ వాహనములకు డ్రైవింగ్ లైసెన్స్ లేని కారణముగా కేసు నమోదుచేశారు. ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు .వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడపాలని తెలియచేశారు.

## 10వ తరగతి పరీక్షల్లో సెయింట్ ఆన్స్ ప్రభంజనం





నమస్తే హైదరాబాద్ : పదవ తరగతి పరీక్షల్లో పెదకూరపాడు స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థిని వెంకట హర్షిత 589 మార్కులు సాధించింది ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అని అలాంటి పాఠశాలలో చదివి మండలంలో మొదటి ర్యాంకు సాధించడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు. ఉత్తీర్ణత సాధించిన హర్షితకు శుభాకాంక్షలు తెలిపారు. పల్నాడు జిల్లా తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి, పెదకూరపాడు మాజీ ఎంపీటీసీ షేక్ ముంతాజ్ మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే ఎంతటి వారైనా ప్రయోజకులవుతారని ఆమె అన్నారు. వెంకట హర్షిత మండలంలో మొదటి ర్యాంకు సంపాదించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇంతటి చక్కని విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో సిస్టర్ వేలంగిని జ్యోతి జ్యోతి ,ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు కంచర్ల సుధాకర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో విజయ విద్యా విహార్

నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు స్థానిక విజయ విద్య విహార్ హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.587/600 సాధించి వెదుళ్లపల్లి వెంకట శివ (చిన్నమక్కెన )మండలంలో ఉన్నతంగా నిలువగా, 583 మార్కులతో గోరంట్ల కుసుమ (చినమక్కెన )ద్వితీయ స్థానంలో, నోముల జశ్విత (నందిగామ ), 580 మార్కులతో తృతీయస్థానం లో నిలిచారు. 43 మంది పరీక్షకు హాజరువగా 12 మంది 500 పైగా మార్కులు సాధించారు. 96%ఉతీ ర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు తెలిపారు. మండల ప్రథమంగ నిలిచిన విద్యార్థులకు, మరియు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల చైర్మన్ కొమ్మాలపాటి శ్రీధర్ , సెక్రెటరీ శ్రీకాంత్




అభినందనలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శి నీ సన్మానించిన గంగారావు



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో కొత్తగా చార్జి తీసుకున్న పంచాయతీ సెక్రెటరీ ఎస్కే మంజూర్అబ్జర్ నీ బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఘనంగా బుధవారం శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు గ్రామానికి మంచి సేవలు అందించాలని గంగారావు అన్నారు ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వెంకటగిరి, ఓర్చు ఆనంద్, ఏసు పదం, సతీష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# చిలుకూరు కాలవోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో కొన్ని శతాబ్దాలుగా కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఏప్రిల్ నెల 22 వ తేదీ, చైత్రమాసంలో 4 వ మంగళవారం, నవమి, తిథి, శ్రవణా నక్షత్రము ,



సందర్భంగా చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఉదయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజలు నిర్వహించారు. మట్టపల్లి వాస్తవ్యులు కొత్త .సందీప్ రెడ్డి,ఆర్తి రెడ్డి, మరియు మంగమ్మ, కుటుంబ సభ్యులు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే అన్నదానం ప్రసాదం వితరణ కొరకు హనుమంతులగూడెం వాస్తవ్యులు, రామాంజనేయులు శ్రావణి దంపతులు, కొండాయిగూడెం వాస్తవ్యులు సైదిరెడ్డి పద్మ దంపతులు కలిసి , 99 స్టీలు ప్లేట్లు అందజేశారు. ఆలయం కమిటీ సభ్యులు భక్తులు కు అన్నదానం ప్రసాదం వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు లక్ష్మయ్య, చంద్రయ్య, సమ్మిరెడ్డి, వీరభద్రం, గోపయ్య, శ్రీనివాసరావు, లక్ష్మి, రోజా భవాని, వెంకటమ్మ, మంగమ్మ పద్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఆలయం సాంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు, రజనీ కాంత్ ఆచార్య, కమిటీ సభ్యులు అన్నదాతలకు స్వామి వారి శేష వస్త్రాలు, శాలువా కప్పి, మెమెంటో అందజేశారు. అందరికీ సకల శుభాలు కలగాలని ఆశీర్వదిస్తూ.

# పొలంలో రోడ్డు వేశారని తెదేపా కార్యకర్త ఆవేదన



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త దాసరి కోటేశ్వరరావు తన పొలంలో తాను లేకుండా 30 సెంట్లు మేర తెలియని వ్యక్తులు రోడ్డు మార్గానికి పొలం తవ్వారని మార్కింగ్ వేశారు అని ఆవేదన బుధవారం వ్యక్తం చేశారు మా తాతల కాలం నాటి నుంచి పొలం సాగు చేస్తున్నామని ఇప్పుడు కొత్తగా రోడ్డు కంటూ పొలం తవటమేందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయవలసిందిగా కోరారు

# పెహల్గాం లో ఉగ్రవాదుల మారణ కాండను తీవ్రంగా ఖండిస్తున్నాం....

## రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు



నమస్తే హైదరాబాద్ : జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాం లో నిన్న జరిగిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు అన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీరాన్ని అల్లకల్లోలం చేసి తద్వారా భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలి అనే దురుద్దేశంతోనే ఉగ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులకు గాని లేక విదేశీ శక్తులకు గానీ దమ్ము ధైర్యం ఉంటే, భారతదేశ హీరోలు అయినటువంటి సైనికులతో పోటీ పడి నిరూపించుకోవాలి తప్పితే ఇలాంటి పిరికిపందుల చర్యలు చేయటం వలన ఒరిగేది ఏమి లేదు అని తెలియ జేశారు. అమాయకులైన భారతీయులను ఉగ్రదాడిలో పొట్టన బెట్టుకోవటం చాలా బాధాకరం అని తెలియ జేశారు. కొత్తగా పెళ్లి చేసుకొని, విహార యాత్రకు వెళ్ళిన నావల్ అధికారి వినయ్ నర్వాల్ ను సైతం హతమార్చడం క్షమించరాని నేరం అని కన్నెర్ర జేశారు. నెల్లూరు జిల్లా కావలి కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఒ

# విద్యార్థులను అభినందించిన విద్యాశాఖ అధికారి



నమస్తే హైదరాబాద్ : పదో తరగతి ఫలితాల్లో 600 మార్కులు గాను 577 మార్కులు సాధించిన పెదకూరపాడు మండలం గారపాడు గ్రామంలోని గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని ఎన్ సాహిర మండల విద్యాశాఖ అధికారి తాడిశెట్టి సత్యనారాయణ అబాలికను ప్రత్యేకంగా బుధవారం అభినందించారు అలానే మరో విద్యార్థి కారు పాడు స్కూల్ కు చెందిన సెకండ్ క్లాస్ మార్కులు సాధించిన సాధిక్ ను అభినందించారు 75 తాళ్లూరు గ్రామం మండల త్రాడ్ హై స్కూల్ విద్యార్థిని నాగూర్ బీ కూడా అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో రాణిస్తున్నాయని హర్షం వ్యక్తం చేసి గారపాడు పాఠశాల తాళ్లూరు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు

# అభినందనలు లోకేష్ సమాజానికిది సందేశం : క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : మాగులూరి ఫౌండేషన్



మాగులూరి ఫౌండేషన్
హుస్సేన్‌నగరం
జననీ జన్మ భూమిశ్చ.. స్వర్గాదపీ గరీయసి...

పెదకూరపాడు గ్రామంలో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయి.. చదువు మానేసిన లోకేష్ అనే విద్యార్థి పరిస్థితి తెలుసుకొని, ఏ సంబంధం లేకపోయినా, చేరదీసి స్థానిక కాకతీయ స్కూల్ లో చేర్పించి.. మాగులూరి ఫౌండేషన్ పలు మార్లు ఉపకారవేతనం అందించి అతని విద్యను కొనసాగేలా చేసింది. ఈనాడు లోకేష్ పదవ తరగతి – 360 మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. మనందరికీ సంతోషం, సమాజానికిది సందేశం. ఆర్థిక స్థితి, ఆస్తి, తల్లిదండ్రులు ఉన్న విద్యార్థులు ఉత్తీర్ణులవటం సహజం.. కానీ లోకేష్ పరిస్థితి పూర్తి విభిన్నం.. పేదరికం, బాధ, నిరాశ, పర్యవేక్షణ లేని విద్యార్థి జీవితం స్థితిగతులు మనందరికీ తెలుసు.. అందుకే మా భాద్యతగా తప్పకుండా అతని ఇంటర్మీడియట్ విద్యకు కూడా మాగులూరి ఫౌండేషన్ ఉపకార వేతనం అందిస్తుంది. గ్రామీణ విద్యాభివృద్ధి అనే ఆశయంతో సాగుతున్న నిరంతర ప్రక్రియ ఇక ముందూ కొనసాగిస్తాం.. గ్రామాల నుండి వెళ్లి ఆర్థికంగా..వున్నత స్థితిలో ఉన్న వారు తిరిగి తమ గ్రామాలలో విద్యాభివృద్ధికి చేయూత నందించి సమిష్టిగా సమాజ శ్రేయస్సుకు మన వంతు సామాజిక భాద్యత నిర్వర్తిద్దాం.. జైహింద్.

NH paper 24-04-25 (4).pmd 7 4/24/2025, 12:59 AM

# సినిమా



## కశ్మీర్ నరకంగా మారుతుంది

జమ్మూ కశ్మీర్?లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలవరపరిచింది. ఈ ఘటనలో అమాయకులైన పర్యాటకులు 27 మంది మరణించారు. భూలోక స్వర్గం లాంటి కాశ్మీర్‌ను చూడటానికి వెళ్లిన పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. అప్పటివరకు పర్యాటకులతో ఆహ్లాదంగా కనిపించిన ఆ అందమైన ప్రాంతం ఒక్కసారిగా భీకరంగా మారిపోయింది. తమ ఆత్మీయులను కోల్పోయి చాలా మంది తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ ఉగ్రదాడి ఘటనపై సినీతారలు స్పందిస్తున్నారు. ఈ ఘటనపై అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, మెగాస్టార్ చిరంజీవి, ఎన్టీఆర్, మహేష్ బాబు, రామ్ చరణ్ వంటి తారలు స్పందించగా.. తాజాగా సల్మాన్ ఖాన్ తన సంతాపాన్ని వ్యక్తం చేసారు.'కశ్మీర్ భూమిపై స్వర్గం లాంటిది. కానీ ఇప్పుడు అది నరకంగా మారుతుంది. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకున్నారు. చనిపోయిన వారి కుటుంబాల కోసం నా హృదయం తల్లడిల్లుతుంది. ఒక అమాయకుడిని చంపడం అంటే మొత్తం ప్రపంచాన్ని చంపినట్లే " అంటూ తన ట్విట్టర్ ఖాతాలో రాసుకోచ్చారు సల్మాన్ ఖాన్. సల్మాన్ ఖాన్ మాత్రమే కాదు, షారుక్ ఖాన్, కియారా అద్వానీ, యష్, అనుపమ్ ఖేర్, కంగనా రనౌత్, రష్మిక మందన్న, అనుష్క శర్మ సైతం సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. తాజాగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సైతం స్పందించింది.ప్రియాంక చోప్రా తన ఇన్ స్టాలో "పహల్గామ్ దాడి వార్త విని చాలా బాధపడ్డాను. ఇది అత్యంత నీచమైన చర్య" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ప్రియాంక చోప్రా ఐక్యరాజ్యసమితి బాలల నిధి (%ఖచీ×జజుఖీ%)కి గ్లోబల్ అంబాసిడర్‌గా కూడా ఉన్నారు.



## ప్రతి రోజు గుప్పెడు బ్లాక్ బెర్రీస్ తింటే ఏమవుతుందో తెలుసా..?



మనం రోజు తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకున్నట్లయితే ఆరోగ్యానికి కాపాడుకోవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. మన రోజు వారి డైట్‌లో కొన్ని రకాల పండ్లను చేర్చుకుంటే చాలా వరకు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారని చెబుతున్నారు. ముఖ్యంగా బెర్రీస్ వంటి పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బెలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్ బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. స్ట్రా బెర్రీలలో ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ అన్నింటిలో సెల్ డ్యామేజ్‌ని తగ్గించే యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది. ప్రతి రోజూ గుప్పెడు బ్లాక్ బెర్రీస్ ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..బ్లాక్ బెర్రీస్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చాలా బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ బెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, పాలీఫినాల్స్ అధికంగా ఉండటం వల్ల ఒత్తిడిని తట్టుకునే శక్తి ఉంటుంది. వీటిని ప్రతిరోజూ తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బ్లాక్ బెర్రీస్ తింటే చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది. బెయిన్ హెల్త్ ని ఇంప్రూవ్ చేయడంతోపాటు బోన్ హెల్త్ ను ఇంప్రూవ్ చేస్తుంది. ముఖ్యంగా బ్లాక్ బెర్రీలో వైద్య పరంగా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో విటమిన్ సి అధికం. ఆరోగ్యానికి చాలా మంచిది. ఎముకల ఆరోగ్యానికి, చర్మ సౌదర్యానికి సహాయపడుతుంది. బ్లాక్ బెర్రీలో తక్కువ కార్బోహైడ్రేట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఈ పండ్లు డయాబెటీస్ వ్యాధి గ్రస్తులకు అద్భుతంగా పనిచేస్తాయి. బ్లాక్ బెర్రీస్‌లో ఫైబర్ తగిన మోతాదులో ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి తగ్గించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బ్లాక్ బెర్రీస్‌ను తరచూ తీసుకోవడం వల్ల మతిమరుపు సమస్యను తగ్గిస్తుంది.

## పెరిగిన బంగారు ధరలతో డీలాపడ్డ స్వర్ణకారులు..



బంగారం ధర లక్ష రూపాయలు దాటేసింది. పది గ్రాముల పసిడి త్వరలో లక్షా పాతికకు వెళ్తుందని అంచనా. బంగారం ధర ఆకాశాన్నంటుండటంతో మధ్యతరగతి ప్రజలు బంగారు వైపు చూసేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా బంగారు వస్తువులు చేయించుకోవడానికి గోల్డ్ స్మిత్ వర్కర్స్ దగ్గరికి రావడం మానేశారు. దీంతో ఉన్న వ్యాపారం పోయి గోల్డ్ స్మిత్ వర్కర్లు డీలాపడ్డారు. ప్రస్తుతం తమ పరిస్థితి దయనీయంగా ఉ ందంటున్నారు స్వర్ణకారులు.స్వర్ణకారులు సాధారణంగా బంగారం, వెండి తోపాటు ప్లాటినం వంటి లోహాలను ఉపయోగించి ఆభరణాలు, ఇతర అలంకరణ వస్తువులను డిజైన్ చేయడం, క్రాఫ్టింగ్ చేయడం, మరమ్మతు చేయడం, సవరించడం వంటి పనులను చేపడతారు. ఒక బంగారు వస్తువు తయారు చేయాలన్నా.. వస్తువు రీప్లేస్‌మెంట్ చేయాలన్న చాలా నిశిత దృష్టి అవసరం. అలాంటి స్వర్ణకారుడు ఇప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మెయిన్ రోడ్ లో 700కి పైగా బంగారు షాపులు ఉన్నాయి. ఇందులో వందలాది మంది స్వర్ణకారులు పనులు చేసుకుంటున్నారు.తాజాగా పెరిగిన బంగారం ధరలతో బంగారం కొనుగోలు చేయలేక మధ్యతరగతి వారు కూడా కనీసం షాపులకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే మమ్మలను ఆదుకోవాలని కోరుతున్నారు. బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నందున ప్రజలు బంగారు ఆభరణాలు తయారు చేయడానికి తమ వద్దకు రాక పనులు లేక స్వర్ణకారులు షాపులు వెలవెలబోతున్నాయి. స్వర్ణకారుల షాపుల వద్ద పనులు లేక కొన్ని షాపులు మూసేస్తే మరికొన్ని షాపుల వద్ద ఖాళీగా పనిలేక నిరాశతో ఉన్నారు.బంగారు ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుంటే ప్రజలు మునుపటి కంటే తక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. తత్ఫలితంగా, స్వర్ణకారులు ప్రతికూలంగా ప్రభావితమవుతున్నాయి అంటున్నారు. చాలా మంది చేతి వృత్తులవారి జీవితాలు ఇబ్బందుల్లో పడ్డాయని, ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న సీనియర్ స్వర్ణకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో స్వర్ణకారులకు లోన్లు రాక.. ఇటు పనులు లేక కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని వాపోతున్నారు. బంగారం ధర పెరుగుదలతోపాటు.. పెద్ద పెద్ద లగ్జరీష్ బంగారం షాపులు వచ్చేయడంతో పనులు బాగా తగ్గిపోయిని వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని ఏదైనా భృతి ప్రకటించాలని కోరుతున్నారు రాజమండ్రి స్వర్ణకారులు. తూర్పుగోదావరి జిల్లాలో ఒక రాజమండ్రిలోనే వెయ్యి మందికి పైగా స్వర్ణకారులు ఈ సాంప్రదాయ వృత్తిపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. ఇక చుట్టుపక్కల స్వర్ణకారులైతే మరొక 3,000 నుంచి 4,000 మంది వరకు ఉంటారు. పూర్వపు ఉమ్మడి గోదావరి జిల్లాలో దాదాపు వేలాది మంది స్వర్ణకారులు పరిస్థితి ఇలాగే ఉందని అంటున్నారు. ఆభరణాల తయారీలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం రావడంతో ఈ వృత్తికి ప్రాధాన్యత తగ్గడం.. మరోవైపు బంగారు ఆభరణాలు రేటు అధికమవడం.. వెరసి సామాన్య స్వర్ణకారుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు.

## లక్నో ఓనర్‌కు వడ్డీతో సహా ఇచ్చిపడేశాడుగా..




మంగళవారం ఢిల్లీ, లక్నో మధ్య జరిగిన మ్యాచ్‌లో కెఎల్ రాహుల్ యాంకర్ రోల్ పోషించాడు. లక్నో వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. తన పాత జట్టుపై కెఎల్ రాహుల్ అర్ధ సెంచరీతో అదరగొట్టడమే కాదు.. ఢిల్లీకి అద్భుత విజయాన్ని అందించాడు. ఇక మ్యాచ్ తర్వాత కెఎల్ రాహుల్, లక్నో ఓనర్ సంజయ్గోయెంకాతో షేక్ హ్యాండ్ ఇస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సీజన్‌లో లక్నో, ఢిల్లీ మధ్య రెండు మ్యాచ్‌లు జరగ్గా.. రెండింటిలోనూ ఢిల్లీ అద్భుత విజయాలు అందుకుంది.ఇక లక్నోతో ఢిల్లీ మ్యాచ్ మొదలు కాకముందే.. అందరి దృష్టి కెఎల్ రాహుల్, గోయెంకాలపైనే పడింది. గత సీజన్‌లో ఇద్దరూ కొన్ని పరిణామాల కారణంగా వైరల్ కాగా.. ఇప్పుడు ఇద్దరూ ఒకరినొకరు ఎదురుపడితే ఏం జరుగుతుందని ఫ్యాన్స్ అందరిలోనూ ఆసక్తి కలిగింది. గత సీజన్‌లో కెఎల్ రాహుల్ లక్నోకు ప్రాతినిధ్యం వహించాడు. ఇక వరుస ఓటముల కారణంగా గోయెంకా.. రాహుల్‌ను లైవ్‌లోనే తిట్టిపోశాడు. ఇక ఇప్పుడు క్యాపిటల్స్‌లో రాహుల్ అద్భుతంగా ఆడుతున్నాడు. లక్నో సొంతగడ్డపైనే రాహుల్.. తన పాత జట్టుపై అర్ధ సెంచరీతో పగ తీర్చుకున్నాడు. కాగా, గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ ఘోరంగా ఓడిపోయింది. ఆ సమయంలో లక్నో యజమాని గోయెంకా.. రాహుల్‌ను మైదానంలోనే తిట్టాడు. దీని తర్వాత ఇద్దరి మధ్య కొన్ని పరిణామాలు చోటు చేసుకోవడం.. ఆ తర్వాత రాహుల్ లక్నో జట్టు నుంచి రిలీజ్ కావడం జరిగింది. ఇక మెగా వేలంలో రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. వరుసగా రాణిస్తూ.. జట్టును విజయపథంలో నడిపిస్తున్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..